
"ఏమిటి లావణ్యా... అప్పటికీ ఇప్పటికీ నీ లావణ్యంలో ఏమాత్రం మార్పు రాలా? ఏదో కాస్త.. ఒళ్లు చేశావంతే. ఈ వయసులో కూడా విపరీతమైన అందాల్ని చిందించటానికి కారణం సంతూర్ సబ్బులా? అహఁ... కాదులే – చుట్టుపక్కలెక్కడా ఆ యాడ్‌లో కనిపించేలా ఏ పిల్లా కనిపించడంలా. లేకపోతే పళ్లరసాలా?'' అంటూ కన్నుకొట్టి అడిగాడు బలవంతరావు లావణ్యని చూస్తూ.

పాండీబజార్ బిజీగా వుండే బిజినెస్ సెంటర్. వందల సంఖ్యలో అక్కడ రకరకాల షాపులున్నా ఏ షాపు ప్రత్యేకత ఆ షాపుదే. ఉండటానికి చెన్నై నడిబొడ్డులో వున్నా పాండీ బజార్లో అడుగుపెడుతూంటే తెలుగునాట ఏదో మంచి నగరంలో అగుడు పెట్టిన తెలుగు ఫీలింగ్ కలుగుతుంది. ఆ పాండీబజార్లో అన్ని షాపులకీ వున్న ప్రత్యేకతనలా వుంచితే 'నాయుడు హాలు'కున్న ప్రత్యేకత ప్రత్యేకమైనది. దాన్లో దొరికే బట్టలు పిల్లల దగ్గర్నుంచీ పెద్దలదాకా అందరి అవసరాలనీ తీర్చటమే కాకుండా పిల్లల ఆట వస్తువులకది ప్రత్యేకమైన షోరూం. అసలక్కడ షాపింగ్ ఒక ప్రివిలేజ్. ఒక స్టేటస్ సింబల్. అక్కడికెప్పుడెళ్లినా సినిమాలకి సంబంధించిన ఏదో ఒక పెద్ద తల కనిపిస్తూనే వుంటుంది.

పసపసా పాన్ నములుతూ, ఎర్రటి లాలాజలాన్ని అతికష్టం మీద మింగటానికి ప్రయత్నిస్తూంటే, ఆ ప్రయత్నంలోనే వచ్చినయ్ ఆ మాటలు. కళ్లార్పకుండా అలాగే తేరిపార చూస్తూ నిలబడిపోయింది

# గ్రాక్ ఛేసర్

ప్రియదర్శినీ మల్లాప్రగడ





వుండాల్సిన మార్దవం వుండకపోవడం వల్ల.

''ఏంటి లావణ్యా వేళాకోళమా? నన్ను వెక్కి రించేటంత పెద్దదానివైపోయావన్నమాట! అంటే... నీ వెనకాలున్న సపోర్ట్ అంత పెద్దదన్నమాట! మంచిదే'' అంటూ గుడ్లురిమి లావణ్యకేసి చూశాడు బలవంతరావు. లావణ్య అతని ఏ భావాన్నీ పట్టించుకోకుండా నాయుడు హాల్లోనే అటూఇటూ తిరుగుతున్నది. షాపింగ్ చెయ్యాలన్న సంకల్పం తుడిచిపెట్టుకుపోయినా పైకిమాత్రం ఆమె హావభావాల్ని కనిపించనివ్వటంలా. మరి సినిమా రంగం ఆమెకి నేర్పిన పాఠమది.

***

ఇరవై రెండు సంవత్సరాల కిందటి మాట... ఆరోజు - చెన్నైగా పేరు మారని మద్రాసు నగరంలో ఉదయాన్నే రైలు దిగింది సెంట్రల్ స్టేషన్‌లో తన స్నేహితురాలు కళావతితో. ఇద్దరూ సినిమాల్లో చేరదామనే దృఢసంకల్పంతో సామర్లకోట నుంచీ బయలుదేరారు ఇంట్లో ఎవరి అనుమతితోనూ సంబంధం లేకుండా... రహస్యంగా...

ఇద్దరూ సుమారు కంటే కాస్త ఎక్కువ మోస్తరు

## ఎయిర్‌టెల్‌తో లక్

పూనాకు చెందిన ముగ్ధా గాడ్సే యాడ్స్‌లో అదరగొడుతోంది. ఈ ఏడాది ఫెమినా మిస్ ఇండియా టైటిల్ గెలుచుకున్న ముగ్ధ క్లోజప్, ఎయిర్‌టెల్, నివియా యాడ్స్‌లో నటించింది. మ్యూజిక్ రీమిక్స్ 'లేకర్ హమ్ దివానా దిల్'తో వెలుగులోకి వచ్చిన ముగ్ధ ఇప్పుడు బాలీవుడ్‌లో అవకాశాల కోసం ప్రయత్నిస్తోంది. అయితే ఆమె ఊహకందని అవకాశం 'ఎయిర్‌టెల్' తో వచ్చింది. ఆ యాడ్‌లో ఆమె షారూక్ ఖాన్‌తో కలసి నటించింది. చూడ్డానికి నాజూగ్గా కనిపిస్తుంది కానీ, పనిలో రాక్షసి. కొన్నేళ్లుగా ఒక్కరోజు కూడా ఖాళీ లేకుండా తన పనిలో మునిగి పోయి వుంది. సెలవు రోజంటే ఆమెకు అయిష్టం.

లావణ్య కొన్ని క్షణాలు.

''ఏంటీ కన్నార్పకుండా అంత 'ఇది'గా చూస్తున్నావ్? పాతరోజులు గుర్తొచ్చినయ్యా? అవునులే... నువ్వు నన్నెట్లా మర్చిపోతావ్? నేను కూడా అప్పుడప్పుడు నిన్ను గుర్తు చేసుకుంటూనే వుంటా - అయినా ఇది జీవితం... తప్పదుగా? పాత కథలను పక్కన పెట్టాలీ... కొత్త కథలకి ప్రాణాలు పొయ్యాలీ! అదుగో... ఆ గ్రీన్‌కలర్ చుడీదార్ వేసుకుందే కౌంటర్ దగ్గరున్న ఆ పిల్ల... ఇప్పుడు మా కొత్త సినిమాలకి హీరోయిన్! దానికి బట్టలు కొనటానికే వచ్చా ఈ షాపుకి ఆరోజుల్లో నీతో వచ్చినట్టు. ఈ సరుకు నూజివీడుదిలే'' కాస్త గర్వంగా అన్న ఆ మాటలని వింటూ తలంతా నెరిసిపోయి, బాగా పెద్దవాడయిపోయిన బలవంతరావుని కన్నార్పకుండా చూసింది లావణ్య ఈసారి కూడా.

ఏంటి లావణ్యా మూగదానిలా మాట్లాడవే ఏంటి సంగతులు? ఫీల్డ్‌లో ఎక్కడా కనిపించడం లేదు.. కొంపదీసి ఏ చెట్టియార్‌తోనన్నా సెటిలైపోయావా ఏంటి? నీ వాలకం చూస్తుంటే ఏదో జరిగినట్టే వుంది. ఆ నగానట్రా... ఖరీదయిన చీరా...'' అతని ధోరణిలో అతనేదో అనుకుంటూనే వున్నాడు.

''అవును సార్.. చాలా కాలమైంది సినిమాలు మానేసి. జీవితంలో అందరూ ఎక్కడో అక్కడ.. ఎలాగో అలా సెటిలైపోవాల్సిందే కదా సార్? నేనూ అంతే. అయినా మీలాంటివాళ్లని నాలాంటివాళ్లెలా మర్చిపోతారు చెప్పండి? కాకపోతే... మన పరిచయం ఎంతటిదయినా అది స్నేహం అనిపించుకోనంత అపవిత్రమైనది ఇద్దరికీన్నూ. నాలాంటి ఎంతోమందికి వేషాలిచ్చే మిమ్మల్ని నేనే కాదు... ఎవరు మాత్రం మర్చిపోగలరు సార్? నా జీవితానికి మీరు చేసిన సహాయాన్ని నేనెప్పటికీ మర్చిపోలేను సార్'' ఆమె అన్న చివరి మాటలు కాస్త కటువుగానే వున్నాయి 'సహాయం' అనే పదంలో లోనే వుండే అందగత్తెలు, పదిమందిలో కాదు కదా... వందమందిలో వున్నా వాళ్లిద్దరే నదరుగా కనిపించుతారు చూపరులకి. కనిపించటమే కాకుండా ఆకట్టుకుని, ఆకర్షించుకోవడం వాళ్ల స్వభావమైపోయింది. చిన్నప్పటినుంచీ ఆనోటా ఈనోటా పొగడ్తలనందుకుంటూ, వయసు పెరగటంతో అందం కూడా పెరగటం... అందంతోబాటు పొగడ్తలు మితిమీరటం, దాంతో వాళ్లిద్దరూ అపురూప సౌందర్యరాశులమని త్రికరణశుద్ధిగా నమ్మి, ఆ నమ్మకం తాలూకు ప్రకంపనలు మనసులో ఏర్పడితే వాటిని తట్టుకోలేక, కాస్త డబ్బు దగ్గర పెట్టుకుని ఇద్దరూ వుడాయించారు సినిమా నగరమైన మద్రాసు నగరానికి. ఇద్దరూ కాస్త స్థితిగల కుటుంబాలకి చెందినవాళ్లవటం వల్ల వాళ్లు కోరుకున్న డబ్బుని వాళ్లు చేజిక్కించుకోవటానికి వాళ్లకంత కష్టమవలా. అందానికి తోడు వయసు కూడా సహకరించడంతో వాళ్లిద్దరి ఆత్మవిశ్వాసం కూడా

అవసరానికి మించే పెరిగింది.

మద్రాసులో రైలు దిగి, పాండీ బజార్లో వున్న రోహిణీ లాడ్జిలో దిగారు ఆటోవాడిచ్చిన సమాచారంతో. వాడు చెప్పినట్టే ఆ లాడ్జి వాళ్ల తాహతుకు మించి, వాళ్ళని ఇబ్బంది పెట్టలా. గబగబా ఇద్దరూ స్నానాలు, టిఫిన్లు ముగించుకుని, ఏ చీర కట్టుకుంటే వాళ్ల అందం పెరుగుతుందని నమ్మారో ఆ చీరను కట్టుకున్నారు జంట కవుల్లాగా. గబగబా వడపళని బయల్దేరారు. అక్కడ మురుగన్ గుడికెళ్లి నమస్కారం చేసుకున్నారు. అక్కడినుంచీ కాస్త దూరంలో వున్న ప్రసాద్ స్టూడియోకి బయలుదేరారు అక్కడేదో తెలుగు సినిమా షూటింగ్ జరుగుతున్నదన్న సమాచారాన్ని తెలుసుకుని.

స్టూడియో లోపలికి వెళితే విజయ్‌కాంత్ నటించే తమిళ్ సినిమాకి సంబంధించిన షూటింగ్ జరుగుతుంటే ఆ భాష... ఆ మనుషులు అర్థంగాక మరో ఫ్లోర్ కెళ్లారు. అక్కడ కూడా మరో తమిళ్ సినిమాకి సంబంధించిన షూటింగ్ జరుగుతున్నది. మాలిని విపరీతంగా తన సోయగాల్ని తనకు తెలిసిన శరీర భాషతో పలికిస్తుంటే, వాళ్ళమ్మ ఆ పక్కనే వున్న అల్యూమినియం కుర్చీలో కూర్చుని, కూతుర్ని ముచ్చటపడి చూస్తూ మురిసిపోతున్నది. ఆ దృశ్యాన్ని కూడా చూసి, అక్కడినుంచీ నెమ్మదిగా కదిలారు, తెలుగు సినిమా షూటింగెక్కడ చూడాలో అర్థంగాక. అసలు తమకి అందిన సమాచారమే తప్పేమోననే అనుమానంతో నీరసించి, అక్కడే లాన్‌లో వున్న బెంచీమీద కాసేపు కూర్చుని ఒకళ్ల మొహాలొకళ్లు నీరసంగా చూసుకుంటూంటే అప్పుడే అటుకేసి వచ్చాడు బలవంతరావు.

''ఏమమ్మాయిలూ.. ఏంటీ సంగతి? తమిళ్ సినిమా షూటింగ్‌కి సంబంధించిన వాళ్లా మీరు? లేకపోతే తెలుగువాళ్లా?''

ఆ మాటల్తో ప్రాణం లేచివచ్చినట్టనిపించింది లావణ్యకి. గబుక్కున లేచి ''అవును సార్.. మేము తెలుగు వాళ్లమే. ఇక్కడ తెలుగు సినిమా షూటింగ్ జరుగుతున్నదని ఎవరో చెబితే చూద్దామని వచ్చాం సార్... కానీ మేం చూసిన రెండుచోట్లా అరవ సినిమాలే జరుగుతున్నయ్ సార్''

''ఓహో... ఇప్పుడర్థమయింది.. సినిమాల్లో వేషాలెయ్యాలని వచ్చిన బాపతన్నమాట! ఏం ఫరవాలేదు. తెలుగు సినిమా షూటింగ్ కూడా నడుస్తున్నదా చివరి ఫ్లోర్‌లో. పదండి నే తీసుకెళతా. కావాలంటే మీరు వేషం కూడా వెయ్యచ్చు. నేనా డైరెక్టర్‌తో చెప్తా''.

''నిజంగానా సార్?'' ముక్తకంఠంతో ముక్తాయించారు వాళ్లిద్దరి సందేహాన్నీ. సిగరెట్ దమ్ము లాగుతూ, పొగని ఎడతెరిపి లేకుండా వదులుతూ వాళ్లిద్దర్నీ తన వెంట రమ్మన్నాడు.

ఆ ఫ్లోర్‌లో ఎంతో హడావుడి జరుగుతున్నది. లైట్‌బాయ్స్... మేకప్ టచప్ బాయ్స్... టీలందించే వాళ్లూ.. డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన, నటీనటులకు సంబంధించిన సహాయకులూ.. డాన్స్ మాస్టరూ – ఒకళ్లేమిటి... ఫ్లోరంతా గోలగోలగా రణగొణ ధ్వనిగా వుంది. పండగ వాతావరణం కనిపిస్తున్నది. అందరి మొహాల్లో అలుపెరుగని ఉత్సాహం చిందులేస్తున్నది.

''ఇదుగో డైరెక్టరు గారూ... ఇప్పుడు మన పాటకు కావలసిన అమ్మాయిలు అవసరం కదా. ఇదుగో వీళ్లిద్దరూ వేస్తారా వేషాలు'' అంటూండగా డైరెక్టర్ వాళ్లిద్దరి మొహాలూ ఎగాదిగా చూసి సరేనంటూ తలాడించాడు. ఆనందంలో మునిగి సతమతమవుతున్న లావణ్య, కళావతుల నోటినుంచీ ఏమాటా రావటంలా.

''సార్... అబ్బ! మేము మద్రాసుకొచ్చీ రాకముందే మాకు సినిమాలో వేషం దొరికిందంటే నాకసులు నమ్మబుద్ధవటంలా సార్... నిజంగా మీరెంత మంచివాళ్లండీ. ఇంతకీ పాటంటున్నారు, మాతో హీరోలెవరు సార్? మేం కన్నకలలని తొందర్లోనే సార్థకం చేసుకుంటామన్నమాట మీ దయతో!'' తెగ ఉత్సాహపడిపోతూ అడిగింది లావణ్య బలవంతరావుని. ఆమెకి కలిగిన ఆనందానికి ఆమె ఒంటిమీదున్న బట్టలసలు నిలవటంలా.

''సరెసర్లే.. ముందా మేకప్పు రూమ్‌కి పదండి మేకొప్పేస్తారు... తరవాత డ్రస్సులవీ వేస్తారు. హీరోల సంగతలా పక్కన పెట్టండి... ముందు రంగు పూసుకోండి... ఆ తరువాత అన్ని విషయాలూ మాట్లాడుకుందాం...'' చాలా తాపీగా రావుగోపాలరావు స్టైల్లో సమాధానం చెప్పి. ఎవరో కనిపించితే వాళ్లని పలకరిస్తూ అటుగా వెళ్లిపోయాడు బలవంతరావు.

***

వేసుకున్న మేకప్పూ, డ్రస్సులూ అసహజంగా, అసౌకర్యంగా అనిపిస్తున్నాయి ఆ వేసుకున్న ఇద్దరికీ. మద్రాసు వచ్చీ రాకుండానే వేషం దానంతట వెదుక్కుంటూ వచ్చింది. అందులోనూ పాట... వివరాలడగద్దని చెప్పాడా బలవంతరావు. అతనికీ ఈ సినిమాకీ సంబంధమేమిటో తెలీదు... కానీ అతని మాటకి ఈ కంపెనీలో మంచి విలువే వుందని గుర్తించారిద్దరూ. ఎవరినేమడుగుదామని నోళ్లు తెరుస్తున్నా ఎవరూ వాళ్లనిగానీ వాళ్ల మాటల్ని గానీ పట్టించుకోవటంలా. బుడబుక్కలాళ్ళలా తయారయిన వాళ్ల గెటప్పులో కాస్తంత సిగ్గు పడుతున్నారిద్దరూ. వేసుకున్న డ్రస్సులు ఇద్దరివీ ఒకేలా వున్నాయి. పైకి పీక్కుంటుంటే కింది భాగాలు కనిపిస్తూ... కిందికి పీక్కుంటుంటే పైభాగాలు కనిపిస్తున్నాయి. కాస్త ఇబ్బందిగా వున్నా ఎప్పుడు నోరు తెరవాలో తెలీటంలా అక్కడున్న ఆ ఉత్కంఠ వాతావరణానికి.

''ఓ.. భేష్.. భేష్ – మేకప్పూ, కాస్ట్యూమ్స్ కూడా వేసుకున్నారా? బాగుంది. ఈ మేకప్పులో చాలా అందంగా వున్నారు మీరిద్దరూ. పైకొస్తారు మీరిద్దరూ... పెద్ద హీరోయిన్లవుతారు. ఇప్పుడు నంబర్‌వన్ పొజిషన్‌లో వున్న జయప్రదా, జయసుధా, శ్రీదేవిలతో పోటీపడగలిగే అందచందాలున్నయ్ మీలో...'' అంటూ కాస్త ఎక్కువగానే పొగిడాడు బలవంతరావు ఇద్దర్నీ. ఆ పొగడ్తలకి వాళ్లిద్దరూ వాళ్ళ స్పృహలో లేరుకదా... అసలీ ప్రపంచంలోనే లేరనిపిస్తున్నది.

''సార్... మాతో వేసే హీరోలెవరో మీరు చెప్పలేదు'' లావణ్యకు ఇంకా ఉత్సాహంగానే వుంది తెలుసుకోవాలని.

''ఇదుగో చూడు లావణ్యా. ... ఏదో మీరు కనిపించారు.. కనిపించిన వెంటనే మీ మొహాలు చూసి జాలిపడి పోనీలే పాపం వీళ్లకి హెల్ప్ చేద్దామని అనుకున్నా.. వేషాలిచ్చా ఇద్దరికీ కూడా. ఇంత పెద్ద కంపెనీలో మీరు వేషాలెయ్యటమే ఎంతో గొప్ప విషయం. బాలా ప్రొడక్షన్స్ ఎంత పెద్ద కంపెనీ... ఎన్ని గొప్పగొప్ప సినిమాలు తీసింది... మీకు తెలుసా? దాని ఓనర్ని నేను. మీరు కొత్త పిల్లలు.. ఏ వివరాలూ మీరు అట్టే అడగకూడదు. మీరు రావటానికి ముందే ఇక్కడ అన్ని నిర్ణయాలు జరిగిపోయినయ్. అదుగో... ఆ మూల ఫాన్ పక్కన కుర్చీలో కూర్చుని అద్దంలో చూసుకుంటున్నదే .. ఆమెగారే ఈ సినిమాకి హీరోయిన్! ఆమెతో పాట ఇప్పుడు మీ ఇద్దరికీ'' అంటూ వేలుతో చూపించాడు.

వేలు చూపించిన దిశగా ఇద్దరూ ఒకసారి చూశారు. గుండె ఝల్లుమన్నదిద్దరికీ. ఆమె కథ, జ్యోతి, శివరంజని లాంటి ఎంతో గొప్ప సినిమాల్లో నటించి, సహజ నటన్న పేరు తెచ్చుకున్న జయసుధ ఆమె. ఆమెతో కలిసి నటించటం గొప్పగానే అనిపించినా ఆమెతో పాటంటే ఆ పాట ఆమె మీదే అయుండచ్చని ఒక్కసారిగా నీరుకారిపోయారిద్దరూ.



ప్రభుత్వం వారు పంపిన దిక్కుమాలిన ఫారం చూసి చిర్రెత్తుకొచ్చింది కుర్రటీచర్ సుబ్బారావుకి. మీ ప్రాంతంలో ఒంటెలెన్ని వున్నాయి, అన్న కాలమ్‌కి ఎదురుగా 100 అని రాశాడు. గొర్రెలకి ఎదురుగా ఒక్కటి కూడా లేవు అని ఫిలప్ చేశాడు.

ఇది చదివిన పై అధికారి కోపంతో ఎంక్వయిరీకొచ్చి సుబ్బారావుని నిలదీశాడు.

''ఎడారి లేని చోట వంద ఒంటెలెలా వచ్చాయో చూపించు'' అని అడిగాడు.

''అవునండీ ఈ విషయాన్ని ఒంటెలు కూడా గుర్తించి ఇటీవలనే రాజస్థాన్‌కి వలసెళ్లాయి'' అన్నాడు సుబ్బారావు.

''మరి గొర్రెలో...'' తెలివిగా అడిగాడు అధికారి.

''అవన్నీ ప్రభుత్వాఫీసుల్లో చేరిపోయాయండీ'' అన్నాడు సుబ్రావ్.



అంతలో ఇంకో పదిమంది వీళ్లలాంటివాళ్ళే... అలాంటి బుడబుక్కల డ్రస్సులలోనే వచ్చారు. వాళ్లలో వీళ్లిద్దరూ కలిసిపోయారు. 'షాట్ రెడీ' అని డైరెక్టర్ అరిస్తే 'స్టార్ట్ కెమెరా' అంటూ డాన్స్ డైరెక్టర్ ఒక విజిల్ వేస్తూ అరిచింది. దాంతో పాట మైకులో హోరెత్తి వినిపిస్తూంటే డాన్స్ డైరెక్టర్ విపరీతమైన ఉత్సాహంతో ఉరకలేస్తూ గ్రూప్ డాన్సర్లని ఉత్సాహపరిచింది. ఆ గ్రూప్ హీరోయిన్ చుట్టూ తిరిగింది పాటలో. అంతా స్పీడ్‌గా జరిగిపోయింది. నిజానికి ఇదంతా జరగటానికి ఆరోజంతా పట్టినా ఆలోచించుకోవటానికి గానీ.. మాట్లాడటానికి గానీ... మాట్లాడుకోవటానికి గానీ ఎప్పుడూ ఎక్కడా అవకాశం దొరకలా వీళ్లిద్దరికీ.

"మీరెంతో అందగత్తెలు కావచ్చు మీ కాలనీకో... మీ వూరుకో... మీరుంటున్న ఏరియానో... మీ కులానికో – కానీ ఇక్కడికొచ్చేవాళ్లు మామూలుగా ఉన్న ఆడవాళ్లు రారు. అందరూ మీలా అనుకొనే వాళ్లే వస్తారు. వాళ్ల అందాల తాలూకు పొగడ్తలకి తట్టుకోలేకే వస్తారు మీలాగే. అయినంత మాత్రాన అందరూ హీరోయిన్లయిపోరు. మీకంటే ముందొచ్చినవాళ్లు, మీకంటే స్ట్రగులయినవాళ్లు ఎంతోమందున్నారీ ఫీల్డులో. పెద్దపెద్ద హీరోయిన్లే నానా అగచాట్లు పడి పైకొచ్చారు. నిదానం...నిదానం అవసరమిక్కడ. ఈసారికీ వేషాలెయ్యండి... నాకు తెలిసిన కంపెనీల్లో ఇంకేమన్నా ఇప్పించుతా మీకు. వేషం వేసినందుకు తిండి, రవాణా కాక రోజుకి వంద రూపాయలు ముడతయ్ మీకు" బోధించినట్టు చెప్పాడు బలవంతరావు వాళ్లకి కటువుగా అనిపించే నిజమైన సమాచారాన్ని. చేదు మందు తిన్నట్టుగా మొహాలు పెట్టి గుడ్లప్పగించి చూస్తుండిపోయారు వాళ్లిద్దరూ.. అనుకున్న పనే దొరికినా ఆ అనుకున్న పనిలో అధమాన్ని చూస్తున్నందుకు.

* * *

చూస్తుండగానే లావణ్య పెద్ద గ్రూప్ డాన్సరయింది. వాహినీ, ప్రసాద్, అరుణాచలం, భరణి, సత్యా లాంటి బిజీ స్టూడియోల్లో ఏ భాషకి చెందిన షూటింగ్ జరిగినా హీరోయిన్‌తో చేసే గ్రూప్ డాన్సులో ఒక భాగమైపోయింది లావణ్య బలవంతరావు 'అండదండ'లతో. ఇక బతకటానిక్కావలసిన తిండికీ, బట్టకీ వెతుక్కోకుండా సరిపోయింది. హీరోయిన్ అవలేనని తెలుసుకునేలోపు లావణ్య చాలా బిజీ అయి, ఏ ఆలోచనకీ తావులేకుండా సమయం లేకుండా అయిపోయింది. రోజులు గడిచిపోతున్నాయి. కోడంబాకం బ్రిడ్జి కింద కళావతితో కలిసి తీసుకున్న ఒక గది వాటా పేరుకే వుంది తప్ప దాన్లో ఆమె వుండేదే లేదు. షూటింగ్‌లు లేనప్పుడు తెలిసిన ప్రొడక్షన్ వాళ్లెవరన్నా చెబితే ఎక్కడికన్నా వెళుతుంది.. వాళ్ల ఒంటరితనానికి కంపెనీ ఇచ్చి, వాళ్లిచ్చిన ప్రతిఫలాన్ని తెచ్చుకుని కాలం గడుపుతున్నది. ఎంతమంది అనామకులకి... ఎంతమంది అప్రాచ్యులకి తను కంపెనీ ఇచ్చిందో తనకే లెక్కకందదు.

ఈలోపల కళావతిని ఆమధ్య ఒక మళయాళం డైరెక్టర్ గ్రూప్ డాన్స్‌లో చూసి, ముచ్చటపడి, ఆమెతో స్నేహంచేసి, ఆమెను ఏకంగా పెళ్లే చేసుకున్నాడు. కళావతికి గృహిణిగా ప్రమోషన్ వచ్చిన తరువాత లావణ్య జీవతం యాంత్రికంగా మారిపోయింది. ఒకనాడు కళావతింటికెళితే ఆమె చెప్పనే చెప్పింది 'నేనొక మర్యాదస్తుడికి భార్యనయ్యానిప్పుడు... నేను నీలాంటి ఎక్స్‌ట్రాలతో తిరిగితే మా ఆయనకి మంచిది కాదు' అని. నిజమే కదా... ఎక్స్‌ట్రా పాత్రనుంచీ గృహిణి పాత్రకి ప్రమోట్ అయినప్పుడు మంచి పాత్రకే న్యాయం చెయ్యాలనుకుంటుంది ఏ స్త్రీ అయినా.

ఇప్పుడు లావణ్య, కళావతిలలో... వాళ్లవాళ్ల హోదాలలో చాలా తేడా వచ్చిది. ఒకప్పుడు కళావతి కంపెనీని వాళ్ల ఒంటరితనాన్ని పోగొట్టుకోవటానికి వాడుకున్న 'పెద్దమనుషులు' కూడా ఇప్పుడు కళావతికిచ్చిన మర్యాదని లావణ్యకివ్వటంలా.. ఇది నిజం... జీవితపు కట్టుబాటులో ఇది నిజంగా యథార్థం. కట్టుబాట్ల చాటున ఎన్ని అక్రమ సాంగత్యాలున్నా అవి కనిపించవ్. ఈ పెద్దమనుషుల కూటమిలో చేరి కళావతి కూడా పెద్దమనిషయిపోవటంతో లావణ్య గ్రూప్ డాన్సర్‌గా మరీ పెద్దదయిపోయింది పారితోషికంపరంగా. రోజులు సంవత్సరాలుగా తొందరగా మారిపోయాయి.

***

తన అందచందాల మీద అపారమైన నమ్మకముండి, హీరోయినవటానికి మద్రాసు వచ్చిన లావణ్య సినిమా మనుషుల కల్లబొల్లి తీపి కబుర్లతో తన గమ్యాన్ని పూర్తిగా మర్చిపోయి, బలవంతరావు పుణ్యమా అని ఒక ఎక్స్‌ట్రాగా... గ్రూప్ డాన్సర్‌గా అయిపోయి, అటు కుటుంబ సభ్యులకి తన మొహం చూపించలేక... ఇటు సినిమా రంగంలోని మేడిపండు జీవితంలో ఇమడలేక సతమతమైపోయింది. సంవత్సరాలు అలా గడుస్తూనే పోతున్నాయి.

ఒకరోజు ఒక ప్రొడక్షన్ అసిస్టెంట్ భార్య పోయిన ఒక పెద్దాయనకి పరిచయం చేశాడు లావణ్యని. ఆ పెద్దాయన ఒంటరితనానికి ఆమె బాసటగా నిలిచినప్పుడు ఒక కండిషన్‌తో ఆ పెద్దాయన ఆమెని భార్యగా చేసుకుంటానని మాటిచ్చాడు... ఆ కండిషన్ ఆమె ఎన్నటికీ తల్లి కాకుండా వుండాలని. అన్నీ ఒప్పుకుని ఆమె అతనికి భార్య అయింది. ఆయన వయసులోనే కాదు...వ్యాపారంలో.. డబ్బులో... సంఘంలో కూడా పెద్దే. ఉన్న నలుగురు పిల్లలూ పెద్దవాళ్లయి ఎవరి జీవితంలో వాళ్లు మునిగిపోయారు. ఆయన అరవై తొమ్మిదో వసంతం సందర్భంలో ఆయనకి బట్టలు తేవడానికి నాయుడు హాల్‌కి వచ్చిన లావణ్యకి బలవంతరావు బడబాగ్నిలా కనిపించాడు. విధికి కాస్త జాలి కలిగి ఆమెని ఒక కంటితో ఓరగా చూడడం వల్ల పెద్దాయనకయినా భార్యగా స్థానాన్ని సంపాదించుకుని, ఆ స్థానం, ఆ హోదాతో సంతృప్తిగా బతకటాన్నలవాటు చేసుకుంది. తనకున్న అందానికి ఈ సినిమా పీడా లేకుండా... గ్రూప్ డాన్సర్ మచ్చ లేకుండా వున్నట్టయితే ఎవడో గొప్పవాడికే ఇల్లాలయి, అతని పిల్లలకి తల్లయుండేది. గృహిణి హోదా వచ్చిన తరువాత కూడా కళావతి దగ్గరకెళ్లాలని గానీ..: మాట్లాడాలని గానీ అనిపించలా కళావతి కలిగించిన గాయం గుండెకి తగలడం వల్ల.

బలవంతరావు కనిపించటంతో మళ్లీ ఆ బురద జీవితం... బురద వృత్తీ... బురద వాతావరణం అన్నీ కళ్లెదుట కనిపించాయి. ఒళ్లొక్కసారిగా గగుర్పొడిచింది.

ప్రాణాన్నంటిపెట్టుకున్న శరీరమే మొయ్యలేనంత బరువనిపించుతుంటే కొన్న బట్టలు.. అవి ఉన్న పాకెట్లు మరీ మొయ్యలేనంత బరువనిపించి వూసురోమనుకుంటూ నిట్టూర్పుతో కార్లో చతికిలబడింది. డ్రైవర్ ఇంటిమొహాన్ని పట్టించాడు కారుని.

★